మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## పింఛన్ ఇప్పియండి సారూ..!

**అధికారులను వేడుకున్నా పింఛన్ ఇవ్వలే..ఓ వృద్ధురాలి ఆవేదన..**


అనంతమ్మ వృద్ధురాలు

**అమరచింత, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అమరచింత తనకు 80 సంవత్సరాలు దాటిన అధికారులు పింఛన్ ఇవ్వలేదని ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది వనపర్తి జిల్లా అమరచింత మండలం కొంకన్వాని పల్లి గ్రామానికి చెందిన అనంతమ్మ సొంత ఊరు కిష్టం పల్లి 50 సంవత్సరాల క్రితం తన భర్త హనుమయ్యతో కలిసి కొంకన్మన్ పల్లి గ్రామంలో స్థిరపడింది. 40 సంవత్సరాల క్రితం భర్త మరణించాడు, అప్పటినుండి ఉన్న ఒక కూతరు అంజమ్మతో కొన్ని సంవత్సరాలు జీవించంది. కొన్నేళ్ల క్రితం తన కుమారైనా అదే ఊరికి చెందిన ఓ వ్యక్తికి ఇచ్చి వివాహం చేసింది. తనకి ఎవరూ లేకపోవడంతో ప్రస్తుతం కూతురు వద్దే జీవిస్తోంది. తనకు ఆసరా మంజూరు చేయాలని అధికారుల చుట్టూ కాళ్లఅరిగేలా తిరిగానని ఆవేదన వ్యక్తం చేసింది. చివరి దశలో ఉన్న తనకు కూతురే బాగోగులు చూసుకుంటుందని ప్రభుత్వం ఇచ్చే పింఛన్ కనీసం తన ఖర్చులకైనా వస్తాయని ఇప్పటికైనా అధికారులు తనపై దయవుంచి పింఛన్ మంజూరు చేయాలని కోరుతుంది.

## ఇక సమరమే..!

- ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో నేతలు బిజీ బిజీ
- జడ్చర్లలో గెలుపెవరిది..
- బీఆర్ఎస్ నుంచి బరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల్లోకి..
- అభ్యర్థులను ఖరారు చేయని కాంగ్రెస్, బీజేపీ



**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఎన్నికల షెడ్యూల్ రావడంతో రాజకీయ నేతల్లో ఉత్కంఠ నెలకొన్నది. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఓ వైపు దూసుకుపోతుండగా, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను నేటికీ ప్రకటించకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. జడ్చర్ల బరిలో లక్ష్మారెడ్డి హ్యాట్రిక్ కోసం వేచి చూస్తుండగా కాంగ్రెస్ నేతల్లో మాత్రం అనిరుధ్‌రెడ్డి, ఎర్రశేఖర్ వర్గీయులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఎర్రశేఖర్ నారాయణపేట నుంచి పోటీలో ఉంటారని ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా అర్థమవుతున్నది. అయితే జడ్చర్ల నుంచి అనిరుధ్‌రెడ్డి బరిలో ఉంటారని పార్టీ వర్గీయులు చెబుతున్నారు. ఈమధ్య కాలంలో మల్లు రవిని ఎర్రశేఖర్ వర్గీయులు సైతం జడ్చర్లలో అడ్డుకుని విభేదించారు. తమ నాయకుడు ఎర్రశేఖర్‌కు జడ్చర్లలో కాకుండా నారాయణపేటలో టికెట్ ఇవ్వడం ఏంటని నిలదీసినట్లు తెలిసింది. అయితే పార్టీలో ఉండే విభేదాల ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు పడుతుంతో వేచి చూడాల్సిందే. కాంగ్రెస్ నేత అనిరుధ్‌రెడ్డి ఇటీవల చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర కొంతమేరకు ఆయనకు మైలేజీ ఇచ్చిందనే చెప్పాలి.

**బీజేపీలోనూ..**

బీజేపీ నేతల్లో మాత్రం ఉత్కంఠ నెలకొన్నది. ఇప్పటికీ నియోజకవర్గ నాయకురాలిగా బాలాత్రిపురసుందరి పోటీలో ఉండనున్నట్లు సమాచారం, అయితే ఆమె ఇప్పటికే పార్టీ అధిష్టానానికి జడ్చర్ల టికెట్ ఇవ్వమని దరఖాస్తు కూడా చేసుకున్నారు. కాగా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీతారాం జావర్ ఇటీవలె బీజేపీలో చేరడంతో రాజకీయ పరిణామాలు మారాయి. ఆయన కూడా టికెట్ ఆశిస్తున్నట్లు ఓ వర్గం నాయకులు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థిని ప్రకటించే వరకు పార్టీ శ్రేణులు కార్యక్రమాలు, విస్తృతంగా నిర్వహించే పరిస్థితి లేనట్లు తెలుస్తున్నది.

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఢీకొట్టెదెవరు..**

జడ్చర్లపై బాగా పట్టున్న నేతగా, పార్టీ ఆవిర్భావం నుంచి టీఆర్ఎస్‌లో కొనసాగుతూ ఉద్యమ సమయంలోనూ కీలకంగా ఉండి, తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించారు ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. ఉద్యమ సమయంలో తొలిరాజీనామా చేసి జడ్చర్లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ స్ఫూర్తి రగిల్చారు. స్వరాష్ట్రంలోనూ వరుసగా రెండుసార్లు భారీ మెజార్టీతో గెలుపొంది, హ్యాట్రిక్ బరిలో ఉన్న లక్ష్మారెడ్డి లాంటి నేతను ఢీకొట్టేదెవరో, నిలిచేదెవరో, ప్రజల మనసును పొంది ఎన్నికల్లో గెలిచేదెవరో వేచి చూద్దాం. అయితే అభివృద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన ప్రజలు తమకు ఓటేసిన గెలిచేది తామే అంటూ ధీమాలో ఉన్నారు. ఇదిలా ఉండగా బీజేపీకి ఓటు బ్యాంక్ పెరిగినా కాంగ్రెస్‌కు కాస్త ఇబ్బంది అయ్యేలా కనిపిస్తున్నది. అధికారపార్టీ నేతగా కేసీఆర్ అత్యంత నమ్మకం కలిగిన నేతగా, సౌమ్యుడిగా , వివాదరహితుడిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి చాలా ప్లస్‌లు ఉన్నాయి. అయితే ఇవన్నీ దాటి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిపై పైచేయి సాధించడం అంటే అంత ఈజీ కాదని స్థానికులు అంటున్నారు. వచ్చే నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఎటు వైపు నిలుస్తామరో, డిసెంబర్3న వెలువడే ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉంటాయో వేచి చూడాల్సిందే..

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..

**కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష**

**శ్రీనివాసపురం కు చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక**

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కేసీఆర్ నాయకత్వమే ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి మండల రైతు బంధు అధ్యక్షుడు దేవర్ల నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీనివాసపురంకు చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ మంత్రి.నిరంజన్ రెడ్డి మాటాడుతూ ప్రతి గడపకూ వెళ్లాలని..ప్రతి మనిషిని కలవాలన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల మద్దతు అభ్యర్థించాలని, కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు, అభివృద్ధి చెందని గ్రామం లేదన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మవడి, న్యూట్రిషన్ కిట్, రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరంటు, ఆసరా ఫించన్లు, కంటివెలుగు తదితరపథకాలు దేశంలోనే మరే రాష్ట్రంలోనూ లేవని పేర్కొన్నారు. ఉచిత చేపపిల్లలు, సబ్సిడీ గొర్రెల పథకాలతో గొల్ల, కురుమలు మత్స్యకారుల కుటుంబాలకు ఆసరా అని, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పథకాలు అమలు అవుతున్నాయన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు వారి కాళ్ల మీద వాళ్లునిలబడి ఆర్థికంగా బలపడాలన్నది కేసీఆర్ ఆకాంక్షని, పని చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రతిఓటరునూ కోరాలన్నారు.


మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు పార్టీ నాయకులు

## తరాలు మారిన తలరాతలు మారలే..!

- మా వాటా మాకు దక్కాల్సిందే...
- రాయితీలతో రాజీ పడే ప్రసక్తే లేదు...
- రాజ్యాధికారమే మా లక్ష్యం...
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**అచ్చంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** తరాలు మారిన మా బీసీల తలరాతలు మారలేదని, నాటి నుంచి నేటి వరకు బానిసలుగానే చూస్తూ బీసీలను ఓటు యంత్రాలుగా బ్యానర్, జెండాలు కట్టే కార్యకర్తలుగానే చూస్తూ గద్దెనెక్కిందుకు మాత్రం అధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల నాయకులకు, పార్టీలకు బీసీల్లో చైతన్యం తీసుకొచ్చి రానున్నరోజుల్లో చరమగీతం పాడుతామని బీసీసంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షులు జాజులశ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. పోరాటం పటిమను కలిగిన వారసత్వం నుంచి వచ్చినబీసీలను నాటి నుంచి నేటి వరకు అణిచివేతకు గురిచేస్తూ ఆర్థిక, రాజ్యాధికారానికి దూరం చేస్తున్న అధిపత్య పెత్తందారులపై మాపూర్వీకుల ఆశయసాధనతో పోరాటాన్ని సాగించి పెత్తందారులు పెట్టేబిక్షను ఆశించడం కాదు... అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో మా హక్కులను సాధించుకొని శాసించే స్థాయికి - మిగతా2లో..


బీసీ సంఘం సమావేశానికి మద్దతు తెలుపుతున్న నాయకులు

## ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌను లో భద్ర పరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ చంద్రకళ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు బబిజెపి తరుణ్, కాంగ్రెస్ షేక్ జమీల్, సిపిఐ ఆంజనేయలు, వైఎస్ఆర్ టిపి అతికుల్ రహమాన్, హమ్ ఆద్మీ పరమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ రామ్ గోపాల్, బహుజన సమాజ వాది తదితరులు పాల్గొన్నారు.


ఈవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

## అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా బాలల సంరక్షణ విభాగానికి సంబంధించినటువంటి అధికారులు ఈ రోజు ఎస్పీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో పంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీఎన్ వెంకటేశ్వర్లు డిఎస్పీ కే సత్యనారాయణ ఇతర పోలీస్ సిబ్బంది అందరూ పొల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..బాలికల యొక్క హక్కులు వారి యొక్క అభివృద్ధి, వారికి పూర్తిగా స్వేచ్ఛ, స్వతంత్రం కల్పించినప్పుడే వారు పురుషులతో సమానంగా రాణిస్తారని, నేటి సమాజంలో పురషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అందుకు బాలికలు చదువు పై శ్రద్ద కనబర్చి బాగా చదువుకోవాలని చదువు వల్లనే వారు ఉన్నత స్థానాలకు ఎదురుతారని వారు అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఇలా పలు అంశాల పై ఉన్నతాధికారులు అందరు మాట్లాడడం జరిగంది.



## ప్రజల్లో మార్పు వచ్చింది కాంగ్రెస్ అభ్యర్థిదే విజయం..

**అభివృద్ధి పేరుమీద ప్రజాధనం వృథా చేశారు**

**మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ప్రజల్లో మార్పు వచ్చిందని, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిదే విజయమని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల దుర్మార్గమైన పాలనను అంతం చేయడానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేసినట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో పార్టీలకతీతంగా ప్రజ్ఞలను భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. కాని ఇప్పుడు ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా చూడలేదన్నారు. డిసెంబర్ 3న మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య వస్తుందన్నారు. కలిసిమెలిసి ఉండే ఈ ప్రాంతంలో పదేళ్ల నుంచి ప్రజలను విడదీశారని ఆరోపించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరు మీకు ఫోన్ చేసి భయపెట్టినా ఫోన్ కాల్స్ రికార్డు చేయాలని కోరారు. మహబూబ్నగర్కు పైపైన మేకప్‌లు చేశారేగాని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. వందలకోట్ల నిధులు తెచ్చి దుబారా చేయడం అభివృద్ధికాదని, ప్రభుత్వఖజానాకు ఎమ్మెల్యేకాపాలాగా ఉండాలన్నారు. అభివృద్ధిపేరుతో ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపించారు. పట్టణం నడిబొడ్డున బైపాస్‌ను తీసుకోచ్చారని, బైపాస్‌లో ప్లాట్లు కోల్పోయిన వారికి మాప్రభుత్వం వస్తే నష్టపరిహారం లేదా ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను జిల్లాకలెక్టర్ నిష్పక్షపాతంగా అమలుచేయాలని కోరారు. అంతుకుముందు పాతపాలమూరు, గోల్.మజిద్ ప్రాంతాల్లో ఆరు గ్యారంటీ పథకాల గురించి యెన్నం తదితర నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆమరేందర్ రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయ కులు లక్ష్మణ్ యాదవ్, మల్లు నరసింహారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్నం శ్రీనివాస్ రెడ్డి

## అభివృద్ధి వెంటే మేముంటాం..

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ కాలానికి చెందిన బీజేపీ నాయకుడు నాగార్జున, అతని సహచర మిత్రమండలి 20 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు జడ్చర్ల లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కండువా కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయంలో గత తొమ్మిదేళ్లలో పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని సంక్షేమ పథకాలు పేదవారికి అందుతున్నాయని పార్టీ పథకాలను ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నట్లు నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ అభ్యున్నతికి పనిచేయాలని సరైన సమయంలో ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేసి ఎన్నికలు సజావుగా నిర్వహించేలా చూడాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** రాజకీయ పార్టీల అభ్యర్థుల సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు ఎన్నికల నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ఈ సువిధ ద్వారానే అనుమతులు అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్ధేశం చేస్తూం మాట్లాడుతూ నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట మూడు నియోజకవర్గాల్లోని రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఎన్నికల విధుల్లో అలసత్వం వీడి పనిచేయాలని, ఎప్పటికిప్పుడు కేసుల వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి పంపాలన్నారు. నిర్లక్ష్యం చేసే ఎంతటి వారినా వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థుల సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునే ముందు ఎన్నికల నియమావళి ప్రకారం తప్పనిసరిగా ఈ సువిధ ద్వారానే అనుమతులను అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రతి రోజు రోజువారి నివేధికలను ఉదయం 9 గంటల లోపు జిల్లా ఎన్నికల అధికారికి నివేధికలు పంపేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ముందు నిర్వహించే బందోబస్తు గూరించి చర్చించారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రవర్తన నియమాళిని ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, వీడియో సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆయా బృందాలకు శాసనసభ నియోజకవర్గాల వారీగా విధులు కేటాయించామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం, నగదు, కానుకల పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పోలీస్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సువిధ యాప్ నిర్వహణపై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మనోహర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, అచ్చంపేట ఆర్డీఓ గోపిరామ్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్‌కుమార్, అచ్చంపేట డీఎస్పీ కృష్ణ కిరణ్, కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, నర్సింహ్ములు, టాటాబు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి..

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 24,48,72 నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పై రాజకీయ పార్టీలకు సంబంధించిన, బ్యానర్లు, వాల్ పోస్టర్లు, గోడ రాతలు ఎక్కడ లేకుండా తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, గోడలపై రాతలను వెంటనే తొలగించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో తిరిగి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా 24 గంటల నివేదిక 48 గంటల నివేదిక 72 గంటల నివేదిక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నివేదించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. వనపర్తి జిల్లాలోని అన్ని పోటింగ్ కేంద్రాలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు, మరుగుదొడ్లు, వీల్ చైర్స్, ర్యాంపులు మంచినీటి సౌకర్యం, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.


జిల్లా కలెక్టర్.తేజస్ నంద్ లాల్ పవర్

## ఎన్నికల నియమావళిని పాటించాలి: వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

**వనపర్తి క్రైం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా, ప్రశాతం వాతావరణంలో జరిగేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పి రక్షిత కృష్ణ మూర్తి ఆదేశించారు. శాసన సభ ఎన్నికల్లో భాగంగా పోలీస్ సెక్టోరియల్ అధికారులకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లతో పూర్తి సిద్దంగా ఉండాలని సూచించారు. రానున్న శాసన సభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యల పై పలు సూచనలు, సలహాలు చేశారు. ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యలు గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి. పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడిమో కవరేజ్ చేయడం, క్యాష్, లిక్కర్, ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. ఎస్ ఎస్ టి టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు తెలియజేశారు. పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు. ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాల పై దృష్టిసారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోపాల్ పేట్ మండలంలోని బుద్దారం గండి, పెద్దమందడి మండలం మోజర్ల గేట్ దగ్గర, అమరచింత మండలం నాగర్కడ్మల్ దగ్గర, పెబ్బేరు మండలం రంగాపురం దగ్గర చెక్ పోస్టులకు ఏర్పాటు చేశమన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 7,93,000/ నగదు, 290 లిటర్స్ లిక్కర్ పట్టుకోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ మధుసూధన్, వనపర్తి సీఐ శ్రీ మహేశ్వరరావు, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూర్ సీఐ శ్రీ రత్నం, సీసీఎస్ సిఐ, ఎలక్షన్ సెల్ ఎస్సై రామరాజు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది, సెక్టరియల్ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

## గెలుపు దిశగా కాంగ్రెస్ దూకుడు...

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ అవలంభిస్తున్న తీరును ఎండగట్టి ప్రజల అభివృద్ధికి ముందడుగు వేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మద్దతు పెరిగి రానున్న ఎన్నికల్లో గెలుపు దిశగా దూకుడు పెంచిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలంలోని మెదక్‌పల్లి, చింతలపల్లి, గట్టుఇప్పలపల్లి గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాటలతో మాయం చేసే పార్టీయేని, ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధిని మరిచి స్వలాభ అభివృద్ధికి పాటు పడుతున్న కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు అనాటి తెలంగాణ ఉద్యమాన్ని ఆసరాగా తీసుకొని నేటి అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి కంకణబద్ధులై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధకారం కట్టబెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పూర్వ ఉపాధ్యాయుల ఆత్మీయసమ్మేళనం..

**-హాజరుకానున్న ఉపాధ్యాయులు,విధ్యార్థులు**

**దేవరకద్ర,అక్టోబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఈ నెల 15న స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల పూర్వ ఉపాధ్యాయుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విధ్యార్థులకు విధ్యనందించిన పూర్వ ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. పూర్వ ఉపాధ్యాయులే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో విధ్యనభ్యసించిన పూర్వ విధ్యార్థులందరూ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఆ రోజు ఉదయం 10గంటలకు స్థానిక ఫ్లైఓవర్ వంతెన ప్రారంభం నుండి స్థానిక శ్రీనివాసగార్డెన్ ఫంక్షన్‌హాల్ వరకు ఉపాధ్యాయులు స్వాగతర్యాలి నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులపై పూలుచల్లుకొంటూ విధ్యార్థులు వేదిక వరకు తీసుకవస్తారు. అనంతరం విధ్యార్థుల ఉపన్యాస కార్యక్రమాలతో పాటు ఆయా సంవత్సరాల పూర్వ విధ్యార్థులు గురువులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తారు. కార్యక్రమానికి హాజరయ్యే విధ్యార్థులకు భోజన సౌకర్యాన్ని కూడ కల్పిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## సోతులమడుగులో గడపగడపకు బీఆర్ఎస్..!!



**భూత్పూర్,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల ప్రకారం బుధవారం భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామంలో జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు బీఆర్ఎస్ పేరిట ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడిచిన పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామ చావడి వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో ఎవరికి ఎందుకు ఓటెయ్యాలని అంశంపై ప్రధానంగా చర్చించినట్లు మనెమోని సత్యనారాయణ తెలిపారు. గడపగడపకు బీఆర్ఎస్ పేరిట తాము చేస్తున్న విస్తృత ప్రచారానికి మంచి స్పందన వస్తోందని మనెమోని తెలిపారు. మాజీ ఎంపిటీసి రమేష్ చందర్ నాయక్, నాయకులు గుద్దేటి వెంకటయ్య, కొండ రమేష్, రాజారెడ్డి, టి శ్రీనివాసులు, ఎస్ మల్లేష్‌కుమార్, కుమ్మరి యాదయ్య, కుమ్మరి గుండన్న తదితరులు పాల్గొన్నట్లు మనెమోని సత్యనారాయణ తెలిపారు.

## దేవీ శరన్నవరాత్రోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...



**కల్వకుర్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవీ మాత కన్యాకపరమేశ్వరి దేవాలయంలో దసరా పర్వదినాలను పురస్కరించుకొని 9 రోజుల పాటు నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవాలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 25వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, ఉత్సవాలకు హజరు కావాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించి దేవీ శరన్నవరాత్రోత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, స్పెషల్ నాలెడ్జ్ ప్సన్ కుడుముల మనోహర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు బాదం రాఘవేందర్, బాదం రఘు, కోశాధికారులు శివ్వ శ్రీనివాసులు, అర్థం కోటేశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## పీఎం విశ్వకర్మ కులవృత్తులకు భరోసా



**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రధాని మోడీ పీఎం విశ్వకర్మ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రారంభించి చేతి వృత్తులకు ఎంతో భరోసానిస్తున్నారని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాసోజు పాండురంగాచారి అన్నారు. మండల కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుంటున్న కేంద్రాన్ని కాసోజు పాండురంగాచారి, శ్రీనివాసాచారిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం చేతి వృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగించేవారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకంలో 18 సంప్రదాయ చేతి వృత్తుల వారికి అవకాశాలు ఉన్నాయని, సంబంధిత వృత్తుల వారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చెన్నయ్యచారి, కొండల్, ఆన్‌లైన్ కేంద్ర నిర్వాహకులు మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థిని విద్యాభివృద్ధికి ఉప్పల చేయూత...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** శ్రీ బాలాజీ డెంటల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎస్ఐ నరేందర్‌కు స్థానికులు విషయాన్ని సూచించారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్‌కు విద్యార్థిని ఆర్థిక ఇబ్బందుల గురించి వివరించడంతో స్పందించిన ఆయన విద్యార్థిని విద్యాభివృద్ధికి రూ.15వేలు సమకూర్చారు. గురువారం నందు అకాడమీ డైరెక్టర్ నందునాయక్, బుచ్చిబాబులు విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మల్లేష్, రోహిత్ తదితరులు ఉన్నారు.

## ఆలయానికి పాపిశెట్టి రాము విరాళం..



**వెల్దండ,అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రముఖ సామాజిక వేత్త, మెడికల్ షాపు యజమాని ఆమనగల్లుకు చెందిన పాపిశెట్టి రాము రూ.6వేల విరాళాన్ని గౌడ సంఘం నాయకులకు అందించారు. వీరితో పాటు ఉడతల వెంకటయ్యగౌడ్ రూ.21వేలు, తిర్మన్‌దాస్ వెంకటయ్యగౌడ్ రూ.10వేల చొప్పున అందించారు. కార్యక్రమంలోగౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్, గ్రామ సంఘం అధ్యక్షులు అల్లాజీగౌడ్, సాయిలుగౌడ్, యువరాజ్‌గౌడ్, అల్లాజీగౌడ్, నర్సింహ్మగౌడ్, బాల్‌రాంగౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# తరాలు మారిన తలరాతలు మారలే..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ఎదుగుతామన్నారు. బుధవారం వంగూరు మండల పరిధిలోని వంగూరు గేటు వద్ద ఉన్న వైవీ ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా వంగూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వంగూరు గేటు నుంచి వంగూరు గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీసీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తరాలు మారిన మా బీసీల తలరాతలు మారలేదని, నాటి నుంచి నేటి వరకు బానిసలుగానే చూస్తూ బీసీలను ఓటు యంత్రాలుగా బ్యానర్, జెండాలు కట్టే కార్యకర్తలుగానే చూస్తూ గద్దెనెక్కేందుకు మాత్రం అధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల నాయకులకు, పార్టీలకు బీసీల్లో చైతన్యం తీసుకొచ్చి రానున్న రోజుల్లో చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు. 65శాతం ఉన్న బీసీలకు దక్కాల్సిన వాటాను ఇవ్వకుండా 2,3 శాతం నుంచి 12 శాతం ఉన్న అగ్రవర్ణాల కులాలకు రిజర్వేషన్లు కల్పించి ఎక్కడ చూసిన అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను కేటాయించి బీసీలకు మాత్రం 23 సీట్లు కేటాయించి చేతులు దులుపుకొని తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బీసీలకు రాజ్యాధికారం దక్కేందుకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని బీసీలకు ఓట్లు వేసి ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకొని పాలన కొనసాగించే వరకు మా ఉద్యమాన్ని ఆపమని ఆయన సూచించారు. ప్రభుత్వాలు అందించే రాయితీలతో రాజీపడకుండా రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ గ్రామాల్లో అగ్రవర్ణాల చేతిలో నలిగిపోతూ హింసలకు గురవుతున్న బీసీల్లో చైతన్యం కల్పించి



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్



జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చట్టసభలకు పంపించే వరకు మా ఉద్యమాన్ని ఆపమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా పార్లమెంట్ నియోజకవర్గంలో 2 సీట్లను బీసీలకు కేటాయించి బీసీ అభ్యర్థిని సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని, అదే విధంగా అన్ని పార్టీలు బీసీ సీఎం అభ్యర్థులను ప్రకటించాలని, లేనిచో ఏ పార్టీ అయితే బీసీలకు సముచిత స్థానం కల్పించి సీఎం అభ్యర్థిని బీసీ అభ్యర్థిని ప్రకటించినట్లైతే రాష్ట్రంలో ఉన్న బీసీలంతా ఏకమై ఆ పార్టీకి మద్దతు తెలుపుతామని, లేనిచో బీసీలే ఒక పార్టీని స్థాపించి అధిపత్య పార్టీలను బొంద పెడుతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో 130 కులాలకు అసెంబ్లీ సీట్లు ఇవ్వకుండా కేవలం 6 కులాలకు మాత్రమే అసెంబ్లీ టికెట్లను కేటాయించి 130 కులాలను రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలు రెండున్నర కోట్లు ఉన్నప్పటికి ఒక కోటి 25లక్షల మంది బీసీ మహిళలు ఉన్నప్పటికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటుకరమన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలకు ఏడు బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓసీ రిజర్వేషన్ల వల్ల అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకుఉద్యోగాలు రాకపోవడం వల్ల ఆ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, 80 మార్కులు వచ్చిన ఓసీలకు ఉద్యోగాలు రావడంతో చదువుపై బీసీ విద్యార్థులు విసిగిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన వాటాను అందించాలని, లేనిచో రాష్ట్రంలో బీసీలంతా ఏకమై ఉద్యమాలను చేపడుతామని ఆయన హెచ్చరించారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను బీసీ సంఘాల సభ్యులు గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అఖనమోని కాశన్నయాదవ్, పెద్దయ్యయాదవ్, బీఎస్పీ కల్వకుర్తి ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగ అనిల్‌కుమార్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యామ మల్లయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవోలు వెంకటేష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పుల్లయ్యయాదవ్, బీసీ నాయకులు లాలుయాదవ్, అంకు సురేందర్, రమేష్‌గౌడ్, ఎల్లగౌడ్, డిండి బాలస్వామిగౌడ్, దశరథం, ఎర్రవోలు శ్రీను, శ్రీనివాస్, తిరుపతయ్య, బక్కయ్య, సలేశ్వరం, శివశంకర్, శ్రీశైలం, మహేష్, రాఘవేందర్, సుమన్, గణేష్, సైదులు తదితరులు ఉన్నారు.

## చదువులపై బాలికలు శ్రద్ధ వహించాలి:సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి



విద్యార్థినులకు నిఘంటువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** బాలికలు చదువుపై దృష్టి సారించాలని, చదువును అశ్రద్ధ చేయవద్దని, మీలో ఉన్న నైపుణ్యాన్ని పది మందికి ఉపయోగపడేలా ఉండాలని నాగర్‌కర్నూల్ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణ బాలికల పాఠశాల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతి విద్యార్థిని చదువుకోవాలని, చెడు సాహసాలకు పోకూడదని సెల్ ఫోన్లను మీ జీవితానికి ఉపయోగపడేలా చూడాలని, అనవసరమైన వాటికి వెళ్లకూడదని, దానివల్ల ఎన్నోప్రమాదాలు ఉంటాయని, దీనిని గమనించాలన్నారు. చదువుతో పాటు మీకే ఇదే ఆసక్తి ఉంటదో గోల్డెన్ సెలక్షన్ చేసుకోవాలని, దాని మీదనే శ్రద్ధ వహించాలని, అనవసర విషయాలకు మీరు వెళ్లకూడదని, మీ జీవితము మీ మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి విద్యార్థి తమ కుటుంబాలకు మంచి పేరు తెచ్చేవిధంగా చూడాలన్నారు. ఎక్సైజ్ ఏడుకొండలు మాట్లాడుతూ బాలికలు చక్కగా చదువుకుంటున్నారని, ఇంకా శ్రద్ధ వహించాలని, ప్రతి కాంపిటీషన్‌లో బాలికలదే పై చేయి ఉండని, చదువుతోపాటు మీలో ఉన్న నైపుణ్యాన్ని స్వేచ్ఛగా పదిమందికి చెప్పేవిధంగా ఉన్నప్పుడే మీ యొక్క ధైర్యం, నమ్మకం వస్తుందన్నా రు. అనంతరం విద్యార్థినులకు నిఘంటువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమస్త అడ్వైజర్ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీ.వి.రామకృష్ణ, కార్యదర్శి సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## భూత్పూర్‌లో దుర్గ శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ ఏర్పాటు..!!



దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల కమిటీని ఎన్నుకుంటున్న భూత్పూర్ స్థానికులు,ప్రజాప్రతినిధులు, భజనమండలి సభ్యులు

**భూత్పూర్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** భూత్పూర్‌లో రాబోయే 15వతేది నుంచి జరిగే విజయదశమి, దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అధ్యక్షతన స్థానిక శ్రీఅంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటైన పురప్రముఖులు, స్థానిక నేతలు, భజన మండలి సభ్యులు ప్రత్యేక సమావేశంలో ఉత్సవ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ సత్తయ్యగౌడ్, తుపుడ శోభారత్నం, సత్తూర్ అశోక్‌గౌడ్‌గాను, అధ్యక్షుడుగా గొల్ల కడప నారాయణ, ఉపాధ్యక్షులుగా బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, తోక నరేందర్‌గౌడ్‌లు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా చేకేరి నర్సింహులు, కార్యదర్శులుగా మండి ఆటో వెంకటయ్య, బజార్ పరుశురాం, సహాయ కార్యదర్శులుగా గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం శ్రీనివాసులు, దొబ్బలి శ్రీశైలం ,మాల విఠల్‌దాస్ వెంకటేష్, కోశాధికారులుగా సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గొడుగు వెంకట రాజ్, సభ్యులుగా సత్తూర్ సురేష్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం భీమాస్వామి, వి రమేష్, బాలగళ్ల శ్రీను, వి మున్నయ్య, మేదరి రాములు, మండి ఆశన్నలు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అమరచింతను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి..

**అమరచింత రెవెన్యూ డివిజన్ సాధన సమితి డిమాండ్**



అమరచింతల ఏర్పాటు చేసిన రెవిన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు

**అమరిచింత,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** అమరచింతను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అమర్చిత మండల కేంద్రంలోని బీసీ కాలనీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమరచింత రెవెన్యూ డివిజన్ సాధనసమితి నాయకులు కే రాజన్న, జిఎస్ గోపి, విజయ రాములు, ఆయు:ఖాన్, క్యామ భాస్కర్, ప్రభుదాస్ మాట్లాడుతూ, అమరచింత నియోజకవర్గంలో ఉన్న కొందరు స్వార్థ రాజకీయాల కోసం అమరచింతను కనుమరుగు చేయడానికి కుట్ర చేశారని వారన్నారు. అమరచింత నియోజకవర్గ కేంద్రంగా ఉన్నప్పుడు అనేక ప్రభుత్వ కార్యాలయాలు అమరచింతకు వచ్చాయని రాజకీయ నాయకులు అమరచింత పేరు ను లేకుండా చేయడానికి మాజీ ఎమ్మెల్యేలు మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అమర్చింతను నియోజకవర్గం పాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో అమరచింత రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వ ర్యంలో ఆందోళనలకు సిద్దమవుతున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అజయ్, వెంకటేష్, రాజు, భాస్కర్, బుచ్చన్న, శ్యాంసుందర్, ఉసిరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**అమరచింత,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంగం ఆధ్వర్యంలో అమరచింత మండల పరిధిలోని పాముదెడ్డిపల్లి గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ, కేంద్ర ఉపధి హామీ పథకానికి నిధులు కేటాయించకపోవడం వల్ల గ్రామాలలో కూలీలకు 200 రోజుల ఉపాధి కల్పించి 600 కూలి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో టెంటు, ప్రథమ చికిత్స, త్రాగునీరు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న బకాయిలను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాల రాష్ట్రాలలో ఉపాధి హామీకి నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు కేటాయించాలని వారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, రాజు, మహేష్, మొగలి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి దేవరకద్ర శాఖ నగర కార్యదర్శిగా శివకుమార్



విద్యార్థులతో ఏబివిపి నాయకులు

**దేవరకద్ర,అక్టోబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర ఏబివిపి దేవరకద్ర శాఖ నూతన నగర కార్యదర్శిగా శివకుమార్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమానికి ఏబివిపి రాష్ట్ర కార్యసమితి సభ్యుడు నరేశ్‌తేజ ఆధ్వర్యంలో నగర కార్యదర్శిని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి పాలమూరు జిల్లా సంఘటన మంత్రి మల్లికార్జున, పూర్వ నగర కార్యదర్శి సాయికుమర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విద్యుత్ ఏ ఈ సురేష్ బాబు**

**చిన్నచింతకుంట, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని 220 కేవీ విద్యుత్ ఉపకేంద్రం,132 కెవి మరికల్ ఉప కేంద్రాలలో అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు గురువారం రోజున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని మండల విద్యుత్ ఊఈ సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మత్తుల కారణంగా మండలంలోని వడ్డేమాన్, దమగ్నపూర్, సీతారాంపెట్, నెల్లికొం డ, ఫర్దిపుర్, బండర్ పల్లి, లాల్‌కోట గ్రామాల ప్రజలు, వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించగలరని మండల ఏ.ఈ కోరారు.

## సొంతింటి కలలను నేరవేర్చిన సుంకిరెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన బాలమ్మ (75) వృద్ధురాలు ఇల్లు లేక గుడిసెలో నివసిస్తున్నది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఎంతో బాధతో జీవనం కొనసాగిస్తున్న వృద్ధురాలికి ఐక్యత ఫౌం డేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి అండగా నిలిచి ఇల్లును నిర్మించి ఇచ్చారు. ఇల్లు నిర్మించి ఇచ్చినందుకు వృద్ధురాలు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధురాలికి నిర్మించిన ఇల్లును సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కరివెనలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ గ్రామ కమిటీ ఏర్పాటు..!!



**భూత్పూర్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కరివెన గ్రామంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ గ్రామకమిటీని మంగళవారం రాత్రి ఈ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీను తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బీ మల్లయ్య, ఉపాధ్యక్షులుగా బీ కృష్ణయ్య, పి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మల్లేష, కార్యదర్శులుగా బీ వెంకటయ్య, సి తిరుపతయ్య, పి యాదయ్య, బీ మల్లయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీను తెలిసారు. కార్యక్రమంలో కరివెన కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కోడ్ కూసింది వాల్‌రైటింగ్‌పై సున్నం పడింది...



**వెల్దండ, అక్టోబర్11 ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ కూయడంతో వెల్దండలో ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు గ్రామాల్లో వివిధ పార్టీల జెండాలకు ముసుగు వేయడంతో పాటు గోడలపై ఉన్న అన్ని రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను తొలగించి గోడలపై రాసిన వాల్ రైటింగ్‌లపై సున్నం వేశారు. బుధవారం మండల పరిధిలోని కంటోనిపల్లి, భైరాపూర్ గ్రామాల్లో ఎంసీసీ అధికారులు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సునిత, సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో గోడలపై రాసిన రాతలను తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్లకుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,అక్టోబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు భుదవారం రైతులు 22 కింటాళ్ల హంసధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. అత్యధికంగా కింటాల్ హంసధాన్యానికి రూ.2039, అతితక్కువగా కూడ అంతేధర పలికింది. అలాగే 28 కింటాళ్ల ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5459 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.5456 ధర పలికింది. అలాగే 27 కింటాళ్ల ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఉల్లి అత్యధికంగా రూ.2600, అతి తక్కువగా రూ.2110 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## దేవీ శరన్నవరాత్రోత్సవాలను విజయవంతం చేయాలి...

**-ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో ఈ నెల 15 నుంచి 9 రోజుల పాటు నిర్వహించే దేవీశరన్నవ రాత్రో త్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ వివరాల పుస్తకాన్ని మరిచు చీరలు, వస్త్రాల పూజా కార్యక్రమాలు ప్రారంభించి పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈ యేడాది నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శ్రీనివాస సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహించే పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు వాస ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో రాజకీయాలకతీతంగా న్విహించాలన్నారు. కార్యక్రమంలో ఆకుతోట మధుమోహన్, బిల్లకంటి రవికుమార్, హరిబాబు, ఆకారపు విశ్వనాథం, కొట్ర బలరాముడు, ఎలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి చంద్రశేఖర్, చిగుళ్లపల్లి రమణ, బాదం నరేందర్, పొలిశెట్టి బాల చిదంబరం, డివి నారాయణ, మిడిదొడ్డి రామ లక్ష్మయ్య, సాయి రాజా, బ్రహ్మం, విరాట్, అర్థం జయ శేఖర్, కోటేశ్వర్, శ్రీనివాస్, సంబు పాండు, అర్థం సతీష్, భరత్, హకీం కిశోర్, బాదం పరమేశ్వర్, కంచర్ల శ్యాం సుందర్, గంధం ప్రసాద్, శ్రీహర్ష, వినయ్, యాదయ్య, మలిపెద్ది చంద్రశేఖర్, సొమిశెట్టి చంద్రశేఖర్, కండె సాయి, శంకర్, అల్లంపల్లి వాసు బాబుతో పాటు తదితరులు ఉన్నారు.

జిల్లాలో కానిస్టేబుల్స్‌గా వివిధ విభాగాల్లో ఎంపికైన అభ్యర్థులు...

## ఒరిజినల్ సర్టిఫికెట్స్ అందించాలి:జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**జిల్లాలో కానిస్టేబుల్స్‌గా సివిల్, ఏఆర్, టిటి ఎస్ ఎస్‌పీ, ఫైర్, ఐటీ మరియు సి, ట్రాన్స్‌ఫోర్ట్, వార్డర్స్ మరియు ఎక్సైజ్ విభాగాల్లో ఎంపికైన ఎస్ సి టీపీసీ అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలు, ఆన్‌లైన్‌లో తీసుకున్న అటెస్టేడ్ డ్యాకుమెంట్స్‌లతో క్రింద సూచించిన విధంగా ఈ నెల 12,13 తేదీల్లో జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాల ని జిల్లా ఎస్పీ కె.సృజన తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి పర్యవేక్షణలో కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్, సూపరింటెండెంట్ నయీం గార్ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ధృవపత్రాలు, అటెస్టేడ్ డ్యాక్యుమెంట్స్‌లను పరిశీలించి తీసు కోవడం జరుగుతుందన్నారు. సివిల్/ ఏఆర్‌కు ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో ఎంపికైన ఎస్ సిటీపీపీ సివిల్-83, ఏఆర్ 34 మంది ఆర్తులు ఈ నెల 12నాడు, టీఎస్ఎస్‌పీ, ఫైర్ ఐటీ సీ, ట్రాన్స్‌ఫోర్ట్, వార్డర్స్, ఎక్సైజ్ అభ్యర్థులు మొత్తం 102 ఈ నెల 13న జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు తీసుకొని రావాల్సిన సర్టిఫికెట్లు కానిస్టేబుల్ అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, 3 సెట్లు జిరాక్స్ కాపీస్, ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేశాక వచ్చిన అటెస్టేడ్ డ్యాకుమెంట్స్‌పై ఫోటో, అభ్యర్థి సంతకం మరియు గెజిటెడ్ అధికారి సంతకం తప్పనిసరిగా ఉండాలి. ఈ డాక్యుమెంట్స్ 3 సెట్లు జిరాక్స్ కాపీస్ అందించాలని, జిల్లాలో ఎంపికైన అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్స్, అటెస్టేడ్ డాక్యుమెంట్స్ ఇచ్చిన తేదీల్లో జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని, అందజేయని అభ్యర్థులను అబ్సెంట్‌గా పరిగణించబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.




## హడావుడిగా శంకుస్థాపనలు..మాజీ మంత్రి జూపల్లి

**కొల్లాపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**రాష్ట్రంలో నిధులు లేని పథకాలకు కాగితాలు ఇస్తూ అధికార పార్టీ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో పలువురు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు జూపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు నిర్వహించారు. ముక్కిడి గుండం గ్రామానికి చెందిన 40 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జై జూపల్లి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ లబ్ది పొందడానికి నిధులు లేని సంక్షేమ పథకాలు ప్రజలకు ఆశ చూపుతున్నారని, ఓట్ల ఆట మొదలైంది, ఓట్ల కోసం గ్రామాలకు వెళ్లినప్పుడు మీ బండారం బయట పెడుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఓడించడానికి ప్రగతి భవనం నుంచి డబ్బుల మూటలు పంపారని ఆయన అన్నారు. అధికారులను హెచ్చరిస్తున్న తప్పులు చేస్తే మిమ్ముల్ని ఎవరు కాపాడలేదని, ఉద్యోగాలు పోతాయన్నారు. ఓటర్లు సంక్షేమపథకాల డబ్బులుఅకౌంట్‌లో పడకపోతే సీఎం కేసీఆర్‌కు చెంపపెట్టు గా ఓటుతో సమాధానమివ్వాలని ఆయన అన్నారు. గడిచిన 5 సంవత్సరాల్లో ఎందుకు సంక్షేమ పథకాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**మక్తల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**ఈ నెల 15,16,17 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించే సౌత్ జోన్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ద్రోణచార్య అవార్డు గ్రహిత నాగపూరి రమేష్, నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ గోపిచంద్ సహకారంతో నిర్వహిస్తున్న మక్తల్ అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థి జనార్ధన్ సౌత్‌జోన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ జగదీష్ విలేకరులకు తెలిపారు. గత అక్టోబర్ నెల 1న కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్20 బాలుర విభాగంలో హైజంప్, 110 మీటర్స్ హడిల్స్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నారాయణపేట జిల్లా తరుపున ఎంపికైనట్లు తెలపారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కూడా మంచి ప్రదర్శన చేసి మెడల్ సాధించాలని, మన ఊరికి మన పట్టణానికి, దేశానికి పేరు తీసుకొని రావాలన్నారు. విద్యార్థి ఎంపిక పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందనలు తెలిపారు.




## పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం...

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన బచ్చుల సరో జ పక్షవాతంతో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బుధవారం సరోజ కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత మహిళ కుటుంబానికి ఫౌండేషన్ తరుపున అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు ఉన్నారు.



## డెంగీతో చిన్నారి మృతి...

**-వారం రోజులుగా చికిత్స పొందుతూ మృత్యు ఒడిలోకి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన షాజ్మీన(06) డెంగీతో బాధపడుతూ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రెయిన్‌బో చిన్న పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్థరాత్రి మృతి చెందినది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. జిల్లా కేంద్రంలోని 23వ వార్డులోని రహత్‌నగర్ కాలనీకి చెందిన ల్యాబ్ టెక్నిషియన్ మహమ్మద్ షాకేర్ కూతురు షాజ్మీన్‌కు వారం రోజుల క్రితం జ్వరం సోకింది. దీంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా డెంగీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రెయిన్‌బో చిన్న పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు. డెంగ్యూ వైరస్ కారణంగా అవయవాలు క్రమ క్రమంగా పనిచేయకపోవడం వల్ల గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తండ్రి షాకేర్ తెలిపారు. వారం రోజుల పాటు చికిత్స నిర్వహించడమే కాకుండా సుమారు రూ.18లక్షల అప్పు చేసి వైద్యం కోసం వెచ్చించిన పాప దక్కకపోవడం పట్ల చిన్నారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానికేతరులను తరిమికొడుదాం...

**- కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ**

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**స్థానికేతరుల పాలన వల్ల నల్లమల్ల ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరం చేరుకుందని, రానున్న ఎన్నికల్లో స్థానికేతరులను తరిమికొట్టి అచ్చంపేట అభివృద్ధికి పాటుపడుదామని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా హాజీపూర్ నుంచి అచ్చంపేట పట్టణం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అరాచకాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు రానున్న ఎన్నికల్లో ఓడించి అచ్చంపేట ప్రాంతం నుంచి తరిమికొట్టేందుకు కంకణబద్దులయ్యారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ఎన్నాళ్లు ఆత్మవంచనకు గురై అవమానలు పడుతూ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగాలని మండిపడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, 9 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడుతున్నామని, స్థానికేతరులను తరిమికొడితేనే ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో నల్లమల్ల అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సుస్థిరమైన పాలనను కొనసాగించి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. ఎన్నికలు ఆసన్నం కావడంతో అభివృద్ధి గుర్తుకు వచ్చి ప్రారంభోత్సవాలు, శిలఫలాకలు వేయడమే తప్ప పనులు పూర్తి చేయడంలో మాత్రం బీఆర్ఎస్ పాలకులకు పట్టదని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా అచ్చంపేట ప్రాంతాన్ని నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు రాజేందర్, సీఎంరెడ్డి, గౌరి శంకర్, ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ను ఆలింగనం చేసుకొని అభినందనలు తెలుపుతున్న వంశీకృష్ణ

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

**- జిల్లాలో రూ.50లక్షల డబ్బులు సీజ్..**

**- ఒకటి అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు... 5 అంతర్ జిల్లా చెక్‌పోస్టుల ఏర్పాటు-జిల్లా ఎస్పీ కె.మనోహార్**

**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి కొట్ర జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రాన్ని బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహార్ సందర్శించి వాహనాల తనిఖీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పార్థసారథి, సీఐ సోమ నర్సయ్యలతో కలిసి ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎవ్వరైన ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 50లక్షల వరకు నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మున్ననూర్ వద్ద అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు, కొట్ర, మర్రిపల్లి(చారకొండ), ముచ్చర్లపల్లి, మంగనూర్, జటప్రోల్ వద్ద పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో తనిఖీలు చేపడుతామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సరైన ఆధారాలు లేకుండా రూ.50వేల నగదును తరలిస్తే స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామన్నారు. వాహనదారులు అన్ని రకాల ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. జిల్లాలో సమస్యాత్మాక గ్రామాలను గుర్తించి రౌడీషీటర్లను అరెస్ట్ చేయడం లేదా నిఘా ఉంచడం లాంటివి చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రచారం చేసుకొని సహకరించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, కురుమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



చెకపోస్టులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కె.మనోహార్



వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ కె.మనోహార్

# మాదిగలను బీజేపీ ప్రభుత్వం మోసం చేసింది..

**-వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి**

**-మందకృష్ణ మాదిగ మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపిన జెడ్పీ చైర్మన్ సరిత**

**-అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**

ఇటిక్యాల అక్టోబర్ 11 ప్రభాతవార్త:భారతదేశంలోని మాదిగలను బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని, వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తూ భారతదేశంలోని మాదిగల బతుకుల్లో వెలుగులు నింపేందుకు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జెడ్పీ చైర్మన్ సరిత, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లు అన్నారు. వచ్చే శీతాకాల సమావేశ పార్లమెంట్ సమావేశాల్లో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం నుంచి మందకృష్ణ మాదిగ మహాపాదయాత్ర మంగళవారం ఇటిక్యాల మండలంలో కొనసాగి రాత్రి బీచ్‌పల్లి పుణ్యక్షేత్రం వరకు చేరుకుంది. బుధవారం అక్కడి నుంచి బీచ్‌పల్లి కృష్ణానదీ బ్రిడ్జిపై నుంచి పెబ్బేర్ వైపు సాగుతున్న మహాపాదయాత్ర సందర్భంగా వారికి సంఘీభావం తెలిపేందుకు జెడ్పీ చైర్మన్ సరిత, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వాల్మీక సంఘం నాయకులు తదితరులు బీచుపల్లికి చేరుకొని మందకృష్ణ మాదిగకు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ తెలుగు నేల మీద సామాజిక ప్రజాస్వామిక ఉద్యమాల్లో మందకృష్ణ మాదిగ పోరాటం మరువలేనిదని, దళితులకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కలిగితేనే ఎస్సీ కులాల లోని ఉన్న అన్ని కులాల వారికి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందుతాయని, కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ అలుపెరుగని పోరాటం చేస్తూ భారతదేవంలో ఉద్యమం ఇలా చేయాలని రాజీలేని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. 10 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని, వెంటనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో వర్గీకరణ చివరి అంకం వరకకు వచ్చిందని, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి దళితుల కోసం పోరాడుతున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ చేపట్టిన మహాపాదయాత్ర హైదరాబాద్ వరకు కొనసాగుతుండగా మాదిగల తరుపున అనునిత్యం అండగా ఉంటామని భరోసానిచ్చారు. పాదయాత్రకు గద్వాల జిల్లాలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున హజరై పాదయాత్ర వెంట నడిచి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, వడ్డెపల్లి జెడ్పీటీసీ రాజు, అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ రవి, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.



పాదయాత్రలో మందకృష్ణ మాదిగకు సంఘీభావం తెలుపుతున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



పాదయాత్రలో భాగంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**వీపనగండ్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమ పనులు నా బలమని అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నా బలగమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలాలలో ప్రతి గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అన్ని పార్టీల రైతులు, ప్రజలు లబ్ది పొందారని అందుకే కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం ప్రజల అభివృద్ధి అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిందని, రైతే రాజు అనే నానుడిని నిజం చేస్తూ రైతుబంధు రైతు భీమా వంటి సంక్షేమ పథకాలతో పాటు రైతు పండించిన వరి పంటను చివరి గింజ వరకు కొనడం, మద్దతు ధర పెంచడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇంటికి ఆడబిడ్డ భారం అనుకోకూడదని కెసిఆర్ గర్భిణీ స్త్రీలకు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల నుండి ఇవ్వడం, పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్ పథకం, శిశు సంక్షేమ పథకంలో ఆడపిల్ల పుడితే 13000, మగ శిశువు పుడితే 12000, అదేవిధంగా విద్యారంగంలో మన ఊరు మనబడి పథకంలో ఏకరూప దుస్తులతో పాటు, పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఉచితంగా ఇవ్వడంతో పాటు సీఎం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం పథకంతో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఉద్దేశంతో దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు వంటి సంక్షేమ పథకాలు అదేవిధంగా వృద్ధులకు, వికలాంగులకు ఆర్థిక ధైర్యాన్ని ఇస్తూ ఆసరా పింఛన్ 4000 రూపాయలు పెంచడం, ఒంటరి మహిళ పెన్షన్, ఎన్నో సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు లతో కొన్ని లక్షల ఎకరాల బీడు భూములు, సాగు చేసి సస్యశ్యామలంగా మారాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ఒక తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైందని బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలియజేశారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యేగా నున్న గెలిపించాలని తెలియజేశారు.



## ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి:కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి ఎన్ఫోర్స్మెంట్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తరుణంలో జిల్లాలో ఎక్కడ చట్టవిరుద్ధమైన చీప్ లిక్కర్, మాదిక ద్రవ్యాలు, అనుమతులు లేని వాహనాలు, అక్రమంగా డబ్బులు రవాణా వంటివి జరగుచున్న రవాణాపై ప్రత్యేక డేగ కన్ను పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో 6చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, కమర్షియల్ టాక్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మూకుమ్మడిగా సోదాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఏ చెక్ పోస్టు లో ఎవరు పనిచేస్తున్నారు. ఎన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన వివరాలు ఎప్పటికప్పుడు తనకు, కంట్రోల్ రూంకు పంపించాలని ఆదేశించారు. వీధులలో నిర్లక్ష్యం చేస్తే మాత్రం చాలా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో చాకచక్యం తో పాటు పారదర్శకత ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 6 పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇకనుండి రవాణా, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అధికారులు సైతం చెక్ పోస్ట్ వద్ద ఉండి సమన్వయంతో పనిచేసే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభుకుమా ర్, జిల్లా రవాణా అధికారి రామేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి, ఇంకంటాక్స్ అధికారి, సీజన్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

## రాజకీయ పార్టీల పోస్టర్లు తొలగింపు..

**ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం నడుచుకోండి : తహసిల్దార్ వరలక్ష్మి**

**వీపనగండ్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**వీపనగండ్ల మండల కేంద్రంలో తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కథలప్ప పర్యవేక్షణలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల గోడ పత్రికలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎలక్షన్ కమిషన్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సంద ర్భంగా గోడ పత్రికలు రాజకీయ పార్టీల బ్యానర్లు తొలగించడం జరుగుతుం దని అదేవిధంగా వివిధ రాజకీయ ప్రజా ప్రతినిధులు ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా ఎలక్షన్ కమిషన్ పరిధిలోని అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలె ఆర్ఐ కురుమూర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ప్రజా చైతన్యయాత్ర...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**తాడూర్ మండలం ఏటిధర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి రాజేష్‌రెడ్డి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాటలతో మాయం చేసే పార్టీయేని, ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధిని మరిచి స్వలాభ అభివృద్ధికి పాటుపడుతున్న కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు అనాటి తెలంగాణ ఉద్యమాన్ని ఆసరాగా తీసుకొని నేటి అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి కంకణబద్ధులై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధకారం కట్టబెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాసులు, తాడూర్ ఎంపీటీసీ మల్లయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పులిమామిడి రాజు

## ఘనంగా ఛత్రపతి శివాజీ 350 పట్టాభిషేకం మహోత్సవం

**సదాశివపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 350వ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. శివాజీ మహారాజ్ పట్టాభిషేకులై నేటికి 350 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు మాట్లాడుతూ 1674 సంవత్సరంలో జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి పర్వదినాన శివాజీ మహారాజ్ పట్టాభిషేకం స్వీకరించారని, ఆ రోజునే హిందూ సామ్రాజ్య దివాస్‌గా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పోచారం రాములు, విష్ణువర్దన్‌రెడ్డి, కొండాపూర్ జగన్, మందుల నాగరాజు, నాయికోటి రమేష్, రవి శంకర్, చిన్న పటేల్ హనుమంత్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, యశ్వంత్, వినోద్, శ్రీనివాస్, ప్రభాకర్, నందు ముదిరాజ్, లింగం, సోము, అంజి, రాము పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**రామచంద్రాపురం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌లో బుధవారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని ప్రతి తరగతి విద్యార్థినికి క్లబ్‌వారు బహుమతిని అందించారు. బాలికలకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి రంగంలో బాలికలు ముందుండేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగలను చిన్నచూపు చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**-టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ**



మాట్లాడుతున్న సుల్తాన్‌గారి కృష్ణ

**కొల్చారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాదిగలకు రాష్ట్రంలో ఎలాంటి సీటు కేటాయించకపోవడం మాదిగలకు చాలా సిగ్గుచేటని, మాదిగ జనాభా ధామాష ప్రకారం సీట్లు కేటాయించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారుగల్ల దుర్గయ్య మాదిగ, మండల అధ్యక్షులు ఏసు మాదిగ, ప్రధాన కార్యదర్శి సుల్తానగారి నవీన్ మాదిగ, షేక్ అయ్యా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నేతలు



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**పాపన్నపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని గాంధారిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు (50 మంది) బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెల్లి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, యువ నాయకులు రోహిత్‌రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హన్మంత్‌రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ పాశం వెంకట్‌రాంరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు దయానంద్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, నరిసంహారెడ్డి ఉన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం

**-పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే, చైర్మన్‌లు**



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్మన్‌లు

**జహీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో బుధవారం బిఆర్ఎస్ ప్రముఖులు ప్రత్యేంగా సమావేశం అయ్యారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకుని పాటించాల్సిన పద్దతులు, అమలు చేయాల్సిన సేవలపై బిఆర్ఎస్ ప్రముఖులు నాయకులను సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర బివిరేజస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మున్నూర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్ కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసొద్దిన్, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, నాయకులు బస్వరాజ్‌పాటిల్, సభాష్‌రెడ్డి, భూమారెడ్డి పాల్గొన్నారు.

## మానవవనరుల పరిశోధన ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థినులు

**హుస్నాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని మానవ వనరులశాఖ విద్యా విభాగం వారు ఇటీవల విడుదల చేసిన పరి శోధన ఉపకార వేతనాలకుగాను హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన పదిమంది విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని ప్రిన్సిపాల్ నల్ల రాంచంద్రారెడ్డి,జాతీయ సేవాపథకం ప్రోగ్రాం అధికారి దామెర కరుణాకర్ సత్కరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన గౌరోల్ల రాజవ్వ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,నాయకుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మృతురాలి కుటుంబాన్ని బుధ వారం పరామర్శించారు. రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ నాయకులు నాగరాజు, స్వామి, రాములు, బాబు, నర్సింగ్ ఉన్నారు.

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : కాట

**పటాన్‌చెరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జిన్నారం మండలం అందూరు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డుపథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు శ్రీనివాస్ గౌడ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవెర్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. 10 సంవత్సరాలలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు ఇవ్వని దయనీయ పరిస్థితి నెలకొందని, డబుల్ బెడ్ రూం పేరుతో ప్రజలను వంచించిందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపిస్తే పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.500 గ్యాస్, రేషన్ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ, సొంత ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, రైతులకు రైతుబీమా, ప్రజల సంక్షేమం కోసం అందించే పథకాలను వివరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్



గడప గడపకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పథకల గురించి వివరిస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

రెడ్డి, ఎంపీపీ రవీందర్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల ప్రసిడెంట్స్ వడ్డె క్రిష్ణ, నర్సింగరావు, సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీలు నాగేందర్‌గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజుగౌడ్, జనరల్ సెక్రెటరీలు సత్యనారాయణ, లక్ష్మణ్, క్రిష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనార్టీ ప్రసిడెంట్ హబీబ్ జాని, సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయుసీ అధ్యక్షుడు నరసింహరెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు శ్యామ్‌రావు, కన్వీనర్ వాజీద్, మాజీ అధ్యక్షుడు విరారెడ్డి, మున్సిపాలీటి అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేష్, జిన్నారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, మైనార్టీ అధ్యక్షులు సాజీద్, జయశంకర్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పర్వతాలు యాదవ్, ఉప సర్పంచులు రమేష్, రవిగౌడ్, వార్డుసభ్యులు శ్యామ్ సుందర్, దుర్గేష్, నాయకులు రాజు,గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌చారీ, మల్లేశం, శ్రీశైలం, రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కెఎస్‌జి యువసెన సభ్యులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

**టిఎస్‌యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి**

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా బదిలీలు, పదోన్నతల షెడ్యూల్ అర్ధాంతరంగా నిలిచిపోయిన సందర్భంలో కనీసం బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లనైనా వెంటనే విడుదల చేయాలని, అవసరమైనచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి సభ మంగళవారం సాయంత్రం స్థానిక టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ నిరంతర ఉద్యమకారుడు నాగటి నారా



మాట్లాడుతున్న చావ రవి

యణ అన్నారు. అట్టడుగు వర్గాల నుండి జాతీయ స్థాయి ఉపాధ్యాయ ఉద్యమ నాయకునిగా ఎదిగిన నారా యణ అందరికీ ఆదర్శం అన్నారు. ఉపాధ్యాయ రంగంలో సామాజిక న్యాయ సాధన కోసం తది శ్వాస వరకు పోరాడిన నారాయణ ఆశయాల సాధన కోసం కృషి చేయటమే నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలు, కొందరి వ్యక్తిగత స్వార్థం కారణంగా బదిలీలు, పదోన్నతులు నిలిచిపోయి విద్యారంగంలో సంక్షభం ఏర్పడిందన్నారు. విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని సంక్షోభం పరిష్కారానికి కృషి చేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, శేఖర్, ఝయాజుద్దీన్, పోచయ్య, గణేష్, షాకిర్ అలీ, ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్, బాబు, రాందాస్, పీజీహెచ్ఎం శంకర్, ఐట సభ్యులు అస్గర్ హుస్సేన్, రియాజ్ అహమద్, యూనస్, ఎజాజ్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న బిజెపి నాయకులు

## బిజెపికి రాం రాం.. బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అర్బన్ మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ బబ్బురి నరేష్‌గౌడ్, జనగామ సందీప్, నాంచారుపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు సంకటి నాగరాజు, సికె ప్రమోద్, సంకటి అజయ్, అనిల్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు బిజెపికి రాజీనామా చేసి బుధవారం మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే చిన్నకోడూరు మండలం వితలాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అలాగే మరో 10 మంది యువకులు పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక

**రాయపోల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడేపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరారు. బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు. బిజెపిలో చేరిన వారిలో చందు, మహేష్‌గౌడ్, కనకరాజు,యాదగిరి, వేణు, కృష్ణ, సంతు, పరుశరాములు, రవికుమార్, జీవన్, రవి,గణేష్, శ్రీకాంత్, దాసు ఉన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, సీనియర్ నాయకులు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపిలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## కాంగ్రెస్‌కు బాయ్...బాయ్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలంలోని ఇద్దరు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ కండువాను పుచ్చుకున్నారు. బుధవారం మెదక్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దరిపల్లికి చెందిన రాణెమ్మ, మిర్జాపల్లికి చెందిన సక్కుబాయ్‌లు పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## మల్లన్న ఆశీస్సులతో జనగామ సస్యశ్యామలంగా ఉండాలి

**ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



మల్లన్న అలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి

**కొమురవెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మల్లికార్జున స్వామి అశీస్సులతో జనగామ నియోజకవర్గం ఎప్పుడు సస్యశ్యామలంగా ఉండాలని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యుల తోకలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 యేండ్ల సీఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మల్లన్న అశీస్సులతో మూడో సారి కెసిఆర్ సిఎం కావడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని మరో మారు కెసిఆర్ సిఎం అయితే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా కొమురవెల్లికి మొదటి సారి వచ్చిన రాజేశ్వర్‌రెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

## కొమురవెల్లిలో బంద్ సంపూర్ణం

**కొమురవెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** చేర్యాల రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ కొమురవెల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బంద్ సంపూర్ణంగా ముగిసింది. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలతో పాటు వ్యాపార, వాణిజ్య వర్గాల వారు దుకాణాలు బంద్ చేసి సంపూర్ణంగా బంద్‌లో పాల్గొన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకపోతే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు. చేర్యాలను డివిజన్ కేంద్రంగా ప్రకటించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. కాగా బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.జెఎసి మండల అధ్యక్షులు పబ్బోజు రాములుచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురువయ్యగౌడ్, సీపీఎం మండల కార్యదర్శి సత్తిరెడ్డి,శ్రీనివాస్, అశోక్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్, పోతుగంటి రవి, నాగమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గీతంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**పాల్గొన్న అంతర్జాతీయ నిపుణులు**

**పటాన్‌చెరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో సేనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి అనే అంశంపై హైబ్రిడ్ పద్దతిలో నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ప్రారంభమైంది. సదస్సు చైర్ ప్రొఫెసర్ అశోక్‌ఛటర్జీ జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ఆరంభించి సదస్సు ప్రొసీడింగ్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒకచోట చేర్చి వినూత్న ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, ఆధునిక కండెన్స్ మేటర్ ఫిజిక్స్‌లో తాజా పరిణామాలను పంచుకోవడానికి ఈ సదస్సు తోడ్పడుతుందన్నారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ దత్త్రాత్రి జెయిస్ కె.నగేష్ మాట్లాడుతూ ఈ రంగంలోని అంతర్ విభాగ స్వభావాన్ని ప్రస్తావించడంతోపాటు యువత దినిని సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సు విజయవంతం కావాలని గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ అభిలషించారు. ఈ సదస్సులో భాగంగా బెంగళూరులోని ఐఐఎస్సీకి



సదస్సులో ప్రొసీడింగ్‌లను విడుదల చేస్తున్న ప్రొ. అశోక్‌చటర్జీ తదితరులు

చెందిన ప్రొఫెసర్ విజయ్ బి.షెయోమ్, రష్యా సెయింట్ పీటర్స్ బర్గ్‌లోని ఐటీఎంవో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఇగోర్ యు పోసాన్, టర్కీ ఇజ్మీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చెందిన ప్రొఫెసర్ ఆర్ తుగ్రవల్ సెంగర్, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ జె.సూర్యనారాయణ కీలకోపన్యాసాలు, ఆహ్వాన ఉపన్యాసాలు చేశారు. దీనికి సమాంతరంగా మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం మాట్లాడుతూ ఆ విభాగంలోని అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్ల వివరాలతో పాటు ఇప్పటి వరకు దాదాపు 150 పరిశోధనా పత్రాలను ప్రచురించినట్లు పేర్కొన్నారు. కన్వీనర్ డాక్టర్ ఐవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 170 పరిశోధనా పత్రాలు అందాయని, వాటిలో నుంచి 112 ఎంపిక చేశానన్నారు. సదస్సులో నాలుగు కీలకోపన్యాసాలు, 12 ఆహ్వానిత ఉపన్యాసాలు, 36 మౌఖిక ప్రదర్శనలతోపాటు 60 పోస్టర్లను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. వివిధ విభాగాలకు చెందిన పరిశోధకులు, నిపుణుల మధ్య ఫలవంతమైన చర్చలు, సహకారాలకు వేదికను కల్పిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సు మరో రెండు రోజులు పాటు కొనసాగనుంది.



గోడలపై ఉన్న రాతలను చెరిపేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి**

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి ఆధ్వర్యంలో గోడలపై రాసిన ఆయా పార్టీలకు చెందిన రాతలను చెరిపివేయించారు. బుధవారం పట్టణంలోని 12 వార్డుల పరిధిలో ఉన్న గోడలపై రాతలకు చెరిపేసారు. అంతేకాకుండా పోస్టర్స్, పార్టీల బెలూన్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఎవరైన కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాంరెడ్డి, ఆయా వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన జూనియర్ అసిస్టెంట్‌కు సన్మానం



శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు,నాయకులు, ప్రజాప్రతినిధులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదోన్నతి పొందిన శంకర్‌రెడ్డికి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. జూనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డికి రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి అందుకున్నారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో శంకర్‌రెడ్డిని రెవిన్యూ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ షబానబీ, డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కానిస్టేబుల్‌గా ఎంపికైన గ్రామానికి చెందిన రాజును పోలీసు ఠాణాలో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ సిద్దిరాములు, ఆర్ఐ హనుమంత్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ, నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో ఘనంగా అమృత్ కలష్



సంగారెడ్డిలో అమృత్ కలష్ యాత్రలో తారా కళాశాల విద్యార్థులు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేరీ మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని తారా కళాశాల(ఎ)లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం అమృత్ కలష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రతి కళాశాల నుంచి మట్టిని సేకరించి మట్టిని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఒకచోటకు చేర్చడం జరుగుతుందని, సేకరించిన మట్టిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ట్రైన్‌లో ఢిల్లీకి తరలించి అమ వీరుల జ్ఞాపకార్థం ప్రత్యేకంగా నిర్మించనున్న కట్టడాల్లో మట్టిని వినియోగిస్తారన్నారు. సందర్భంగా కళాశాల విద్యార్థులతో పంచప్రాణ్‌కు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ యం ప్రవీణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, డాక్టర్ సిద్దులు, శివదీప్తి, అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, ఏఓ దినేష్ శుక్ల, సూపరింటిడెంట్ రమేష్, కృష్ణ, రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

**జహీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వివరించారు. ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ పట్టణ ప్రజలకు సూచించారు.

## హుస్నాబాద్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**కోహెడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఈనెల 15న హుస్నాబాద్‌లో సిఎం కెసిఆర్ నేతృత్వంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా అశీర్వాదసభను విజయవంతం చేద్దామని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ పిలుపునిచ్చారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిందన్నారు. తిరిగి బిఆర్ఎస్ పార్టీని గెలుపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అవుల మహేందర్, కర్ర శ్రీహరి, కొక్కుల సురేష్, నాగరాజు, మధుసూదన్‌రావు, నాగరాజు, వంశీధర్‌రావు, పెర్యాల దేవేందర్‌రావు, శ్రీకాంత్, లక్ష్మయ్య, రవీందర్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూళనకై ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలి

**నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి,న్యాయమూర్తి కె.అనిత**

**నర్సాపూర్, అక్టోబర్ 11.ప్రభాతవార్త:** బాల్యవివాహాల నిర్మూళన కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి,న్యాయమూర్తి కె.అనిత అన్నారు. న్యాయసేవా అధికార సంస్థ,జిల్లా న్యాయసేవా అధికార సంస్థ మెదక్ జిల్లా ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిర్మూళన చటం పై అవగాహన కల్పించుటకు మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్, బిసి వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్, విద్యార్థులతో సాంఘీక సంక్షేమ బాలికల వసతిగృహం నర్సాపూర్ లో బుదవారం న్యాయవిజ్ఞాన సధస్సు నిర్వహించారు. ఈసదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండ ల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి,న్యా యమూర్తి కె.అనిత మాట్లాడుతూవిద్యార్థి బాలికలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బాల్యవివాహాలను నిర్మూలించడం కోసం చట్టాల పైన అవగాహన కల్గిఉండాలన్నారు.ఎస్ఐ శివకుమార్,స్వరూపరాణి,వార్డెన్ గాయిత్రి పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు నర్సింలు మృతి

**-నివాళులర్పించిన మాజీ మంత్రి, చైర్మన్**

**జహీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మంగళవారం రాత్రికి ప్రధానోపాధ్యాయులు కక్కరవాడ నర్సింలు గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో నివాసం ఉండే నర్సింలుకు రాత్రికి గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు కర్ణాటకలోని బీదర్ ఆసుపత్రికి, అక్కడి నుంచి వైద్యుల సూచనల మేరకు హైద్రాబాద్‌కు తరలించారు. హైద్రాబాద్‌లోని అపుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరాని లోకాలకు చేరిపోయారు.మండలంలోని బూర్దిపాడ్ గ్రామానికి చెందిన కక్కరవాడ నర్సింలు ఝరాసంగం మండలం కక్కరవాడ గ్రామంలోని ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందిస్తూ వస్తు న్నారు. బుధవారం సాయంత్రం బూర్దిపాడ్‌లో నర్సింలుకు ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, బిజెపి నాయకులు ఢిల్లీ వసంత్, బంధువులు, స్నేహితులు, నాయకులు, విద్యార్థులు కన్నీటి వీడ్కోలు పలికారు.